
అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి - 04 సంచిక - 209 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 7 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

## వరదనష్టంపై శివరాజ్‌తో
# సిఎం చంద్రబాబు సమీక్ష





- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నష్టం వివరణ
- ఎన్డీఆర్ఎఫ్ నిధుల విడుదలలో మార్గదర్శకాలు మార్చాలి
- శివరాజ్‌కు సూచించిన సిఎం చంద్రబాబు

**అక్షర విజేత, విజయవాడ**
వరద నష్టంపై సచివాలయంలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు.ఏపీలో జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా సీఎం, అధికారులు వివరించారు. పలు జిల్లాల్లో 2లో

## వారు చేసిన పాపాన్ని పక్కవారికి
# అంటకడుతున్నారు
### - పురందేశ్వరి

- ప్రతి సందర్భాన్ని రాజకీయం చేయడం వైసీపీ నేతలకు తగదన్న పురందేశ్వరి
- గత వైసీపీ ప్రభుత్వం బుడమేరు పనులను నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- వరద నష్టాన్ని కేంద్రం అంచనా వేసి సాయం అందిస్తుందని వ్యాఖ్య



2

# జగన్ లండన్ పర్యటన వాయిదా ?

- డిప్లమాట్ పాస్‌పోర్ట్ రద్దు
- సాధారణ పాస్‌పోర్ట్ కోసం ఎదురుచూపు
- ఐదేళ్ల పాస్‌పోర్టు ఇవ్వాలని కోర్టుల పిటిషన్
- విచారణ సోమవారానికి వాయిదా

**హైదరాబాద్ అక్షర విజేత,**
వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మూడో తేదీన కుటుంబసమేతంగా లండన్ వెళ్లాల్సి ఉన్నా..ఆయన ఇంకా వెళ్లలేదు. ఏడో తేదీన వెళ్తారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి . కానీ ఆ రోజున కూడా వెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది. దీనికి కారణం పాస్ పోర్టు ఇంకా చేతిలోకి రాకపోవడమే. అక్రమాస్తుల కేసులో నిందితుడిగా ఉన్న ఆయన పాస్ పోర్టును కోర్టులో సబ్ మిట్ చేయాల్సి ఉంటుంది. కోర్టు పర్మిషన్ ఇచ్చినప్పుడు తీసుకుని మళ్లీ సమయం ముగిశాక కోర్టులోనే సబ్ మిటీ చేయాలి. జగన్ 2019లో సీఎంగా బాధ్యతలు చేపట్టడంతో ఆయన డిప్లొమాట్ పాస్ పోర్టుకు అర్హత సాధించారు. తన అసలు



పాస్ పోర్టును రద్దు చేసుకుని డిప్లొమాట్ పాస్ పోర్టు తీసుకున్నారు. ముఖ్యమంత్రిగా ఎప్పుడు రాజీనామా 2లో

## తెలుగు ప్రజలకు వినాయక
# చవితి శుభాకాంక్షలు
### - చంద్రబాబు, పవన్ కల్యాణ్



**అక్షర విజేత, విజయవాడ**
వినాయక చవితి పండుగ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి పండుగ సందర్భంగా దేశ, విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. తొలి పూజ అందుకునే ఆ గణనాథుడు దయతో అందరికీ శుభం కలిగించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. వాడవాడలా చవితి పందిళ్లతో కళకళలాడాల్సిన సమయంలో వచ్చిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు విజయవాడ ప్రజలను తీవ్ర కష్టాల పాలుచేశాయని చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. వారి బాధలు తీర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని, ప్రజలు సాధారణ జీవితం పొందేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఎలాంటి విపత్తులు రాకుండా చూడాలని ఆ వక్రతుండ మహా గణపతిని కోరుకుంటున్నట్టు వెల్లడించారు. విఘ్నాలను అధిగమించి, రాష్ట్రం పురోగమనం సాధించేలా దీవించాలని కోరుకుంటూ... రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందిస్తూ... తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, ప్రజల సౌభాగ్యం అవిఘ్నంగా కొనసాగాలని విఘ్నాలకు అధిపతి అయిన గణనాథుడిని మనసారా వేడుకుంటూ సకల

# వరద బాధితులకు ఆహార పంపిణీ
### - మంత్రి నారాయణ

**అక్షర విజేత, విజయవాడ**
విజయవాడలో ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలుయాపిల్స్, బిస్కెట్లు, పాలు, వాటర్ బాటిల్స్ తో కూడిన ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నామన్న నారాయణబుడమేరు మూడో గండిని పూడ్చేందుకు సైన్యం రంగంలోకి దిగిందని వెల్లడివిజయవాడ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. వరద బాధితులకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బాధితుల కోసం పలు రకాల ఆహార పదార్థాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్యాకెట్లు తయారు చేయించి పంపిణీ చేయిస్తోంది. ప్యాకింగ్, పంపిణీ తీరును మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో నారాయణ మాట్లాడుతూ... ఒక్కో ప్యాకెట్ లో 6 యాపిల్స్, 6 బిస్కెట్ ప్యాకెట్లు, 2 లీటర్ల పాల ప్యాకెట్లు, 3 నూడిల్స్ ప్యాకెట్లు, 2 లీటర్ల వాటర్ బాటిల్స్ ఉన్నాయని తెలిపారు. నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను కూడా అందిస్తామని



చెప్పారు. బుడమేరు మూడో గండిని పూడ్చేందుకు సైన్యం రంగంలోకి దిగిందని తెలిపారు. మరో 24 గంటల్లో పారిశుద్ధ్యం పనులు కూడా పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

## జగన్ లండన్ పర్యటన వాయిదా ?

చేశారో అప్పుడు డిప్లొమాట్ పాస్ పోర్టు ఆటోమేటిక్‌గా రద్దయిపోతుంది. దీంతో విదేశీ పర్యటనకు వెళ్లేందుకు జగన్ తనకు పాత పాస్ పోర్టును ఐదేళ్లకు పునరుద్ధరించాలని సీబీఐ కోర్టులో పిటిషన్ వేశారు. అయితే కోర్టు ఆయన విదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చినప్పటికీ.. ఐదేళ్ల కాలానికి పాస్‌పోర్టు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొనలేదు. ఏడాది మాత్రమే చెల్లుబాటయ్యే పాస్ పోర్టును ఇవ్వాలని తెలిపింది. అయితే జగన్ ఈ ఒక్క ఏడాది పాస్ పోర్టుతో సంతృప్తి చెందలేదు. తనకు ఐదేళ్ల పాస్ పోర్టు కావాల్సిందేనని ఆయన పై కోర్టులో అప్పీల్ చేసినట్లుగా తెలుస్తోంది. దీనిపై విచారణ పూర్తి కాలేదు. సోమవారానికి వాయిదా పడింది. సోమవారం కోర్టులో వచ్చే తీర్పును అనుసరించి ఆయన విదేశీ పర్యటన తేదీలను ఖరారు చేసుకునే అవకాశం ఉంది. ఈ నెల ఇరవై ఐదో తేదీ వరకే సీబీఐ కోర్టు లండన్‌లో పర్యటించడానికి అనుమతి ఇచ్చింది. జగన్ కుమార్తెలు లండన్ లో ఉంటున్నారు. వారిలో ఒకరి పుట్టిన రోజు వేడుకల కోసం సీబీఐ కోర్టు నుంచి అనుమతి తీసుకున్నా... కోర్టు అనుమతి రాకపోవటం, పాస్ పోర్టు రెన్యూవల్ ఆలస్యం కాబోతుండటంతో మాజీ సీఎం జగన్ లండన్ టూర్ వాయిదా పడినట్లయింది. జగన్మోహన్ రెడ్డికి లండన్ వెళ్లడానికి ఐదేళ్ల పాటు పాస్ పోర్టు ఎందుకని.. వెళ్లి వచ్చిన తర్వాత కావాలంటే పొడిగింపు కోసం పిటిషన్ దాఖలు చేసుకోవచ్చు కదా అన్న సందేహాన్ని టీడీపీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డి లండన్ వెళ్తే మళ్లీ తిరిగి వస్తారా లేదా అన్న అనుమానాలు కూడా టీడీపీ నేతలు వ్యక్తం చేస్తూంటారు. ఈ కారణంగా ఈ పాస్ పోర్టు వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. వాస్తవానికి వైఎస్ జగన్ 3న సతీసమేతంగా లండన్ బయల్దేరి వెళ్లాలని అనుకున్నారు. ఇందుకు సీబీఐ ప్రత్యేక కోర్టు ఇటీవల అనుమతి కూడా ఇచ్చింది. కుమార్తె పుట్టినరోజు వేడుకల కోసం 25 దాకా అక్కడే ఉండాలని భావించారు.

## వారు చేసిన పాపాన్ని పక్కవారికి అంటకడుతున్నారు

**అక్షర విజేత, విజయవాడ**

ప్రతి సందర్భాన్ని రాజకీయం చేయడం తగదని వైసీపీ నేతలకు ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి హితవు పలికారు. ప్రజల ప్రాణాలు పోతున్న సమయంలో కూడా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే బుడమేరుకు గండి పడిందని చెప్పారు. గతంలో టీడీపీ ప్రభుత్వం రూ. 400 కోట్లతో బుడమేరు పటిష్టతకు పనులు చేపట్టిందని తెలిపారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిందని పురందేశ్వరి విమర్శించారు. బుడమేరు పనులను వైసీపీ ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే ఇంత విపత్తు సంభవించేది కాదని అన్నారు. వారు చేసిన పాపాన్ని పక్కవారికి అంటకడుతున్నారని దుయ్యబట్టారు. భారీ వర్షాల కారణంగా ఎంత నష్టం వాటిల్లిందో కేంద్ర ప్రభుత్వం అంచనా వేసి సాయం అందిస్తుందని చెప్పారు.

### తెలుగు ప్రజలకు వినాయక

## చవితి శుభాకాంక్షలు

జనులకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని వివరించారు. ఏపీ ప్రజలు వరదలతో భీతిల్లుతున్న తరుణంలో వచ్చిన ఈ వినాయక చవితిని భక్తిప్రపత్తులతో ఆనందదాయకంగా జరుపుకునే పరిస్థితులు లేకపోవడం దురదృష్టకరమని జనసేనాని విచారం వ్యక్తం చేశారు. అందువల్ల వినాయక పందిళ్లను ఆడంబరంగా, ఆర్భాటాలకు పోకుండా సంప్రదాయబద్ధంగా పరిమితంగా చేసుకుని, ఆ విధంగా మిగిలిన నిధులను వరద బాధితులను ఆదుకోవడానికి వినియోగించాలని మనవి చేశారు. మట్టి వినాయక ప్రతిమలనే పూజించండి అని ఎప్పట్లాగే ఇప్పుడూ చెబుతున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నీటిలో కరగని కృత్రిమ పదార్థాలతో రూపొందించిన ప్రతిమలను ప్రోత్సహించవద్దని పిలుపునిచ్చారు. మన భావితరాలకు చక్కని పర్యావరణాన్ని అందించాలన్న సంకల్పాన్ని విస్మరించవద్దని సూచించారు. వరదలు, కరవు కాటకాలు లేని భవిష్యత్తును ప్రసాదించమని "నమామి తమ్ వినాయకం" అని ప్రార్థిస్తూ జనులందరికీ శుభాలు కలగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు.

### వరద బాధితులకు ఆహార పదార్థాలు

## పంపిణీ చేసిన తిరువూరు విలేకర్లు






**అక్షర విజేత,తిరువూరు**

భారీ వర్షాల కారణంగా ముంపుకు గురి అయిన ప్రాంతాల్లో ఎ.పి. యు.డబ్ల్యూ.జె రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తిరువూరు నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో విజయవాడ వరద ముంపు బాధితులకు ఆహార పంపిణీ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. తిరువూరు నుండి ఆహారం,వాటర్ బాటిల్స్ లను ప్రత్యేక వాహనంలో తీసుకువెళ్ళి విజయవాడ చిట్టి నగర్ లోని వరద బాధితులకు స్వయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోగకవర్గం కు చెందిన పలువురు విలేకర్లు పాల్గొన్నారు .

# వరదనష్టంపై శివరాజ్‌తో సీఎం చంద్రబాబు సమీక్ష

ఒకే రోజు అత్యధికంగా 40 సెంటిమీటర్ల వర్షం కురిసిందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. వరద ప్రభావిత జిల్లాలోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని సీఎం వివరించారు. రోడ్లు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని సీఎం చంద్రబాబు తెలిపారు. . తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు వివరించారు. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాలో దెబ్బతిన్న రైల్వే ట్రాక్ పరిస్థితిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఏపీలో వరద నష్టం దాదాపు రూ.5,438 కోట్లు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు కేంద్ర మంత్రికి అధికారులు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ నిధులను రాష్ట్రాలకు విడుదల చేసే విషయంలో ఇప్పుడున్న మార్గదర్శకాలను సడలించాలని సీఎం కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక మరమ్మత్తులకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. శాశ్వత పునరుద్ధరణ పనులకూ తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎలా సాయం అందిస్తారో అదే తీరుగా తెలంగాణకూ సాయం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వరద నష్టాన్ని ఒకే తీరుగా చూడాలని సీఎం విన్నవించారు. విపత్తుల సమయంలో ప్రజలకు సాయమందించే విషయంలో పార్టీలు, రాజకీయాలు ఉండవని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు

# అంగరంగ వైభవంగా వినాయక ఉత్సవ సమితి

### - అధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణంలోని ద్వితీయ సంవత్సరం హిందూ మహా గణపతి ఉత్సవాలు శనివారం 7వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరుగుతుందని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు11 రోజుల పాటు జరగబోయే ఉత్సవాలలో ప్రతి రోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు 11వ రోజు వ ఊరేగింపు శోభాయాత్రతో నిమజ్జన కార్యక్రమం జరుగుతుందిఈ కార్యక్రమంలో భాగంగా 13వ తేదీ హిందూ ధర్మ ప్రచారకులు, అభయ్ హిందూ సేన వ్యవస్థాపకులు శ్రీ రాధా మనోహర్ దాస్ విచ్చేస్తున్నారు. అని తెలిపారు సాంస్కృతిక కార్యక్రమాలతో జరిగే హిందూ మహా గణపతి ఉత్సవాలలో ప్రజలందరూ ఈ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని. అధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్, విజయవంతం చేయాలని



కోరారు

### వరద బాధితులకు అందరికి రేషన్ అందేవిధంగా

# విధులు నిర్వహించాలి : పోలీస్ కమీషనర్

**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**

విజయవాడ నగరంలో నీట మునిగిన ప్రాంతాలలోని ప్రజలంధరికి రేషన్ అంధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు శుక్రవారం వరద ప్రభావిత ప్రాంతాలలోని బాధితులకు రేషన్ అంధిచే విధంగా పోలీసు శాఖ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని విజయవాడ పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు అన్నారు.సదరు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం లో ఎటువంటి అవాంచానీయ సంఘటనలు జరుగకుండా అన్ని ప్రదేశాలలో ప్రణాళికాబద్దంగా పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ నేపధ్యంలో బంధోబస్త్ నిర్వహించు అధికారులు మరియు సిబ్బందికి పోలీస్ కమిషనర్ సిటీ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్ నందు సిబ్బందికి బందోబస్త్ విధులపై పలు మార్గదర్శకాలు, సూచనలు మరియు సలహాలను అందించి దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ వరదల వలన అధిక వర్షాలు వలననగర ప్రజలు ఇళ్లు నీట మునిగి అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ మరియు పోలీస్ యంత్రాంగాలు గత ఆరు రోజులుగా నిరంతరాయంగా సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని,శుక్రవారంగౌరవ సి.ఎం. ఆదేశాల మేరకు బాధిత ప్రజలకు రేషన్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, బాధితులు అందరూ చాలా ఇబ్బందులు పడి ఉన్నారని,, మనం రోటీన్ బందోబస్త్ లాగా కాకుండా సేవా భావం తో శ్రద్ధతో బందోబస్తు విధులు నిర్వహించి బాధితులు అందరికీ సదరు రేషన్ అందేవిధంగా చూడాలని, అవసరమైతే బందోబస్త్ తోపాటు అవసరమమైన వారికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. బందోబస్తులో ప్రధానపాత్ర వహించే సెకార్డ్ ఇన్ ఛార్జ్ లు అప్పటికప్పుడు జరిగే సంఘటనలను అంచనా వేసి చురుగ్గా వ్యవహరించాలన్నారు. అలాగే సిబ్బందికి ఏవైనా అనుమానాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత సెక్టార్ ఇన్ ఛార్జ్ కు లేదా పోలీసు ఉన్నతాధికారుల వారి



దృష్టికి తీసుకురావాలని సూచించారు. బందోబస్తు సందర్భంగా మనస్పూర్తిగా పని చేస్తే సదరు కార్యక్రమం విజయవంతం అవుతుందని తద్వారా ఆయా యూనిట్లతో పాటు పోలీస్ శాఖకు మంచి పేరు వస్తుందని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ అన్నారు.ఈ క్రమంలో పోలీస్ కమిషనర్ గారు ఇతర ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సిబ్బంది పనితీరును గమనిస్తూ అధికారులకు మరియు సిబ్బంది తగు సూచనలు మరియు సలహాలను అంధిచడం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను బోట్ ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుంది.లోతట్టు ప్రాంతాలలోని ప్రజలకు అవసరమైన ఆహారం మరియు మంచినీరు సదుపాయాలను స్వయంగా అంధిచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జీవిత బీమా ముగింపు వారోత్సవాలు

### - జీవిత బీమా పాలసీలపై జిఎస్టి వేయడం సరికాదు..

### - విశ్రాంత వైద్యాధికారి పసుపులేటి సత్యనారాయణ

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణంలోని భీమా వారోత్సవ ముగింపు సమావేశంలో విశ్రాంత వైద్యాధికారి పసుపులేటి సత్యనారాయణ. ఆపదలో ఉన్న కుటుంబాలును ఆదుకోవడానికి కోసం పాలసీదారులు చేసిన జీవిత బీమా పాలసీలపై జీఎస్టీ వేయడం సరికాదని విశ్రాంత వైద్యాధికారి పసుపులేటి సత్యనారాయణ పేర్కొ న్నారు. జీవిత బీమా ముగింపు వారోత్సవాలు భాగంగా శుక్రవారం జీవిత బీమా కార్యాలయంలో వారోత్సవ ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి విశ్రాంత వైద్యాధికారి పసుపులేటి సత్యనారాయణ పాల్గొని జీవిత బీమా ఆవశ్య కతపై విద్యార్థినీ విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఆర్థిక వ్యవస్థ లో పరిపుష్టిగా ఉన్న ఏకైక సంస్థ జీవిత బీమా సంస్థ అని చెప్పవచ్చు ప్రారంభంలో 500 కోట్లతో ప్రారంభమైన జీవిత బీమా సంస్థ నేడు లక్షల కోట్లు తో వృద్ధి చెందిందని ఆయన సూచించారు. జీవిత బీమా సంస్థ ద్వారా నిధులతో భారత దేశమంతటా ప్రాజెక్టులు రోడ్లు భవనాలు తాగునీరు విద్యుత్ వంటి ప్రాజెక్టులకు వనరులు సమకూర్చిందని ఆయన తెలిపారు. రాబోవు రోజుల్లో దేశం ఆర్థిక వ్యవస్థలో అగ్రగామిగా నిలబడుతుంది అంటే అది జీవిత బీమా సంస్థ ద్వారానే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రపంచ మార్కెట్లో వడదిడికలు వలన ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడం వలన ఇప్పటికే కొన్ని ప్రైవేటు సంస్థలు ఓట్లు తిప్పేసాయని మరికొన్ని ప్రభుత్వ రంగ సంస్థలు కూడా అప్పుల ఊబిలో కురుకుపోయాయని ఈ నేపథ్యంలో ఒక పెద్దన్నగా జీవిత బీమా సంస్థ ప్రభుత్వ రంగ సంస్థలను ఆదుకున్నాయని ఆయన మాట్లాడుతూ . ప్రతి ఏటా సెప్టెంబర్ ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు వరకు అనగా వారం రోజులు పాటు



భారతదేశం అంతటా జీవిత బీమా వారోత్సవాలు జరగడం అభినందిని ఏమని ఆయన పేర్కొన్నారు. అలాగే జీవిత బీమా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ సేవతోపాటు ప్రజల ఆర్థిక అవసరాలు అనుగుణంగా వ్యవహరిస్తూ ఒక మార్గదర్శిగా సిబ్బందితోపాటు జీవిత బీమా ఏజెంట్లు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. చిన్ని చిన్ని కుటుంబాలతోపాటు పెద్ద పెద్ద కుటుంబాలు వారిని కలుస్తూ జీవిత బీమా ఆవశ్యకతపై వివరిస్తూ వారికి అండగా ఆపద్బాంధవుగా ఉండేందుకు వారి వారి స్తోమత బట్టి జీవిత బీమా పాలసీలు అందిస్తున్నామని ఆయన అన్నారు. రాయదుర్గం కళ్యాణ్ దుర్గం ప్రాంతంలో అనుకున్నంత పరిశ్రమలు లేకపోయినా 90% మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారని ఆయన అన్నారు. ఉన్నంత ఆదాయంలోనే ప్రజలకు జీవిత బీమా పాలసీలపై వివరిస్తూ పాలసీలు సేకరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. జీవిత బీమా భారతదేశంలో పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీ లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం పంపిణీ చేశారు కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అధికారులు సతీష్ బాబు పద్మావతి రోజావతి ప్రమీలమ్మతోపాటు అభివృద్ధి అధికారులు కె రవికుమార్ టి శ్రీనివాసులు నరేష్ తోపాటు ఏజెంట్లు ఆయా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు జీవిత బీమా సిబ్బంది పాల్గొన్నారు

# వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

# పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





అక్షర విజేత, కొవ్వూరు
విజయవాడ – కృష్ణలంక డివిజన్ 20 లో వరద ముంపు ప్రాంతాల్లో నాలుగవ రోజు కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు పర్యటించారు వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు 25 కేజీల రైస్ , కేజీ కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు,వంట నూనె, పండ్లు , వివిధ రకాలకూరగాయలు, కొవ్వొత్తులు , అగ్గిపెట్టె అన్ని సౌకర్యాలు వరద బాధితులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె మాధవి లత. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

# సంస్థ 330 కుటుంబాలకు

# యస్. సి సబ్ ప్లాన్ వ్యవసాయ పనిముట్లు పంపిణీ

అక్షర విజేత కర్నూలు జిల్లా బ్యూరో:
ఎస్. సి సబ్ ప్లాన్ 2023 -24 పథకం కింద జాతీయ వ్యవసాయ పరిశోదనా నిర్వహణ సంస్థవారు 330 యస్. సి కుటుంబాలకు టార్పాలీన్ షీట్లు, వ్యవసాయ ఉపకరణాలు అందించటం ఆనందదాయకమని మంత్రాలయం నియోజకవర్గం టి . డి. పి ఇంచార్జ్ యన్. రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. పెద్దకడుబురు మండల వ్యవసాయ అధికారి యం. వర ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ వ్యవసాయ పరిశోదనా నిర్వహణ సంస్థ, హైదరాబాద్ వారి సహకారంతో మండల పరిధిలోని హెచ్. మురవణి గ్రామంలో యస్. సి రైతులకు టార్పాలీను షీట్స్ ం

1. యం.బాలకృష్ణన్ , చైర్మన్ , యస్. సి సబ్ ప్లాన్
2. యం.రమేష్ నాయక్ , శాస్త్రవేత్త
3. విజేందర్ రెడ్డి , టెక్నికల్ ఆఫీసర్
4. లక్ష్మణ్ అహిరే , టెక్నికల్ ఆఫీసర్
5. శేఖర్ రెడ్డి , టెక్నికల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

వ్యవసాయ ఉపకరణాలు పంపిణీ చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ యన్. రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి యన్. రమాకాంత్ రెడ్డి, టీడీపీ మండల కోఆర్డినేటర్ బసలదొడ్డి ఈరన్న, టీడీపీ నాయకులు విజయ్, హనుమంత్ రెడ్డి, యోసేపు , మల్లికార్జున,గ్రామ రైతులు మరియు ంస్థ ప్రతినిధులుకార్యక్రమాన్ని ఉద్దేశించి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ పెద్దకడుబురు మండలంలో నాయొక్క మొదటి బహిరంగ సమావేశం యస్. సి రైతులకు వ్యవసాయ ఉపకారణాలు అందించేదిగా ఉండటం శుభపరిణామమని ముమ్ముందు బడుగు బలహీన వర్గాలకు మరింత చేరువయ్యేవిదంగా ఉండటానికి దోహదపడుతుందని, మంత్రాలయం నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని అందులో యస్. సి రైతులు మరింత వెనుకబడ్డారని ఇలాంటి ప్రాంత రైతులను గుర్తించుటలో సహకరించిన పెద్దకడుబురు మండల వ్యవసాయ అధికారి యం. వర ప్రసాద్, ఉపకరణాలు అందించిన నార్మ్ సంస్థ వారికి మురవణి రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయటానికి మావంతు సహకారం అందిస్తామని తెలిపారు. టీడీపీ నాయకులు రమాకాంత్ రెడ్డి, ఈరన్న మాట్లాడుతూ మంత్రాలయం నిజయోజక వర్గం రైతులు ఎప్పుడు కరువు కాటకాలతో ఇబ్బంది పడుతుంటారని ఇక్కడకు వచ్చిన శాస్త్రావేత్తలు కరువు నివారణ కార్యక్రమాలు మరియు తక్కువ నీటితో పండించే పంట రకాల విత్తనాలు ఉచితంగా ఇవ్వటం, డ్రిప్ ఇరిగేషన్ ప్రోత్సాహంచే విదంగా 100% సబ్సిడీలో ఇవ్వటం, డ్రోన్లు పంపిణీ చెయ్యటం వంటివి చేపడితే రైతుల స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు ముమ్ముందు ఇలాంటి పథకాలు మండల రైతులకు మరిన్ని అందేలా చూడాలని కోరారు.









# రాష్ట్ర ప్రభుత్వం ఆదోని మెడికల్ కళాశాల పనులను

# నిలిపివేయాలని ఇచ్చిన మెమో ,ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

అక్షర విజేత కర్నూలు జిల్లా బ్యూరో: ఆదోని మెడికల్ కళాశాల పనులను వేగవంతం చేసి,అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి . ఆదోని పశ్చిమ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆలోచనతో గత ప్రభుత్వం మెడికల్ కళాశాలను నిర్మించ తలపడితే ,ప్రస్తుత ప్రభుత్వం పనులను అడ్డుకునేందుకు ప్రయత్నించడం సమంజసం కాదని సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె .నాగరాజు అన్నారు. శుక్రవారం నాడు స్థానిక ఆదోని పట్టణంలో సబ్ కలెక్టర్ గారి కార్యాలయం నందు పరిపాలన అధికారిణి గారికి రాష్ట్ర ప్రభుత్వం ఆదోని మెడికల్ కళాశాల పనులను నిలిపివేయాలని ఇచ్చిన జీవో ,మెమోలను రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కె .నాగరాజు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతం అన్ని విధాలుగా వెనుకబడి ఉందని అన్నారు. ప్రజలు అనునిత్యం కరువు, కాటకాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి చిన్న వైద్యానికి ఆదోని నుండి మరియు చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు సుమారు 100 కిలోమీటర్లు దూరం ఉన్న జిల్లా కేంద్రం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి ఉన్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం మెడికల్ కళాశాలను ఆదోని ప్రాంతంలో ఏర్పాటు చేసి ,ఆదోని చుట్టుపక్కల ఉన్న ప్రజలకు వైద్య సౌకర్యాలు కల్పించాలని ,ఆదోని మండలం అరేకల్ సమీపంలో మెడికల్ కళాశాల పనులను ప్రారంభించారని అన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు 30వ తేదీన ఆదోని మెడికల్ కళాశాల పనులను నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్( ఏపీ.ఎం.ఎస్.ఐ.డి.సి) చీఫ్ ఇంజనీర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ఈ మేరకు (ఏపి.ఎం.ఎస్.ఐ.డి.సి) సూపరింటెంట్ ఇంజనీర్ కర్నూలు వారు జి. ఎం .ఎస్/2024-25/158 మెమోను సెప్టెంబర్ మూడవ తేదీన సంబంధిత మెడికల్ కళాశాల కాంట్రాక్టర్లకు పనిని నిలుపుదల చేయవలసిందిగా మెమోలు జారీ చేయడం దారుణం అన్నారు. నూతన ప్రభుత్వం వైద్య కళాశాల పనులను ఆపివేయమని ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆదేశాలు ప్రజలను నిరాశ పరచడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం వెంటనే పనులను ఆపివేయమనే ఆలోచనలు మానుకొని, ఆదోని వైద్య కళాశాల కాంట్రాక్టర్లకు జారీ చేసిన ఉత్తర్వులను ,మెమోలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు ,ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆదోని మెడికల్ కళాశాల పనులను వేగవంతం చేసి, ప్రజలకు అతి త్వరలో మెడికల్ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం .సత్యన్న, ఐ. ఎఫ్.టి.యు జిల్లా నాయకులు చెన్నకేశవులు,బాలరాజు, ఏఐకేఎంఎస్ నాయకులు హనుమంతప్ప,బాబు ,పీడీ .ఎస్ .యు జిల్లా నాయకులు సోమశేఖర్, మంజునాథ్ పాల్గొన్నారు.



# వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





అక్షర విజేత, కొవ్వూరు
విజయవాడ – కృష్ణలంక డివిజన్ 20 లో వరద ముప్పు ప్రాంతాల్లో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరావు పర్యటించారు వాగుల్లో పూడిక తీత పనులు. ఆయన పర్యవేక్షణలో నిర్వహించారు.

# ఘనంగా పుట్టినరోజు వేడుక



అక్షర విజేత: చింతలపూడి
ఏలూరు జిల్లా చింతలపూడిలో అంబేద్కర్ ఇండియా మిషన్ ఏలూరు జిల్లా ఇంచార్జ్ అందుగుల పవన్ పుట్టినరోజు వేడుకను జిల్లా నాయకులు కాకర్ల సత్యం ఇంటి వద్ద ఎయిమ్ సభ్యుల సమక్షంలో పుట్టినరోజు వేడుకను స్నేహితులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు పవన్ కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్ నాయకులు కాకర్ల సత్యం, కాంతారావు, వీరేంద్ర స్నేహితులు పాల్గొన్నారు.

# యర్నగూడెంలో ఘోర రోడ్డు ప్రమాదం

అక్షర విజేత, దేవరపల్లి
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం
దేవరపల్లి మండలం యర్నగూడెం గండి చెరువు వద్ద బైక్ ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలోగ్రామానికి చెందిన యువకుడుతానుకొండ చరణ్ మోటార్ సైకిల్ ట్రాక్టర్ ప్రమాదంలోశరీరంనుండి చేయి వేరు కావడంతో క్షతగాత్రుడిని వేరుకాబడిన చేతిని హుటాహుటిన రాజమహేంద్రవరం సాయి హాస్పిటల్ కు తరలించిన అంబులెన్స్ సిబ్బంది జరిగిన సంఘటనను శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు కితెలిపిన మీడియా మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించిన ఎమ్మెల్యే గాయాల పాలైన వ్యక్తికి అండగా ఉంటామని తెలిపిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రావజరిగిన సంఘటన పై స్పందించి అండగా ఉంటామన్న తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లిన విజయభాస్కర్ మానవత జిల్లా కమిటీ సభ్యులు బళ్ల సూర్యచక్రం





## మట్టి గణపతి విగ్రహాలతో పర్యావరణానికి ఎంతో మేలు

## ఇండోస్టార్ హెూ మ్ ఫైనాన్స్ క్లస్టర్ మేనేజర్ బొర్రా సాయి సుమన్ కుమార్





**అక్షర విజేత, తాడేపల్లిగూడెం:**
పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఇండోస్టార్ హెూమ్ ఫైనాన్స్ క్లస్టర్ మేనేజర్ బొర్రా సాయి సుమన్ అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకున పర్యావరణ పరిరక్షణలో భాగంగా శుక్రవారం తాడేపల్లిగూడెంలో మట్టితో చేసిన గణపతి ప్రతిమలను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా సాయి సుమన్ కుమార్ మాట్లాడుతూ మట్టితో తయారుచేసిన గణపతి ప్రతిమలకు రంగులు పూయడం ద్వారా ఆ యొక్క మట్టి విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసినప్పుడు పర్యావరణానికి హాని చేసే రంగు పూసిన ప్రతిమలు జల కాలుష్యం తో పాటు వాయు కాలుష్యం ద్వారా మానవ మనుగడతో పాటు జలచరాలతో పోటు ఇతర జంతువులకు హాని కలుగుతుందని ప్రతి ఒక్కరు మట్టితో చేసిన గణపతి విగ్రహాలను మాత్రమే వినియోగించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మరపట్ల నాగేంద్ర, సి ఓ అచ్యుత రామారావు, ఎగ్జిక్యూటివ్స్ సత్యనారాయణ, సుధీర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల టిడిపి

### జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**అక్షరవిజేత.నంద్యాల :**
నంద్యాల స్థానిక పార్క్ రోడ్డు లో గల బాల అకాడమీ మరియు రవీంద్ర విద్యాసంస్థలు అధినేత రవీంద్ర మాధవిలత ఆధ్వర్యంలో స్థానిక ఆత్మకూరు బస్టాండ్ దగ్గర ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలు వాడి మన పర్యావరణాన్ని మనమే పరిరక్షించుకోవాలని ముఖ్య ఉద్దేశంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు మత సామరస్యానికి ప్రతీకగా వినాయక చవితి నిర్వహించుకుంటారని ప్రతి ఒక్కరూ వినాయక చవితి రోజు వినాయకునిపూజిస్తారని కావున దయచేసి అందరూ మట్టి వినాయకుని విగ్రహాలనే వాడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సిఐ సుధాకర్ రెడ్డి పల్లె వెంకటసుబ్బయ్య మిద్దె చిన్న ఉసేనిబింగుమల్లె శ్యాంసుందర్ గుప్తాగోవిందు తదితరులు పాల్గొన్నారు











## అనంతగిరి మారుమూల గ్రామాల్లో విధులకు డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులు

## పట్టించుకోని ఉన్నతాధికారులు. ఎంఈఓ పర్యవేక్షణ లోపం

## విద్యార్థులకు శాపం.ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు

**అక్షర విజేత అనంతగిరి**
లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటూ.. విధులకు తరచూ డుమ్మా కొడుతూ సొంత పనులకే పరిమితం అవుతూ కొంతమంది ఉపాధ్యాయులు గిరిజన విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం,మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించకపోవడం విధులకు దుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులకు వరంగా మారుతుందని చెప్పక తప్పదు. తమకు చదువు లేకపోయినా తమ పిల్లలు బాగా చదువుకుంటారని పాఠశాలలకు పంపిస్తున్న తల్లిదండ్రుల ఆశలు దుమ్మా కొడుతున్న ఉపాధ్యాయుల వల్ల నీరు గారిపోతున్నాయి.ఒకరోజు కాదు.. రెండు రోజులు కాదు వారాల తరబడి కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాలలకు గైర్హాజరవుతుండడంతో విద్యార్థుల భవిత అంధకారమయం అవుతుంది. పాఠశాలలకు ఉపాధ్యాయులు రాక,విద్యార్థులు సక్రమంగా విద్యనభ్యసించలేక ఆటలకే పరిమితం అవుతున్నారు. ఉపాధ్యాయులు ఎక్కువగా డుమ్మా కొట్టే పాఠశాలలు అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో ఉన్నాయి.ఈ మండలంలోని పెదకోట కివర్ల పంచాయతీ పరిధిలోని బొడ్డపుట్, జాలాడ,కివర్ల, పెదకోట,నక్కుల మామిడి పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు తరచూ విధులకు డుమ్మా కొడుతున్నట్లు ఆయా పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారు. పైన పేర్కొన్న గ్రామాల్లో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విశాఖ, గాజువాక,గోపాలపట్నం,ఎస్.కోట, సోంపురం ప్రాంతాలకు చెందిన వారు కావడంతో వారు వారానికి.. పది రోజులకు ఒకసారి మాత్రమే సంతకాలు పెట్టడం కోసం వస్తున్నట్లు మిగిలిన రోజులలో విధులకు డుమ్మా కొడుతున్నట్లు ఆయా గ్రామాల పాఠశాలల లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు చెబుతున్నారు.విధులకు డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులంతా అనధికార వాలంటీర్లను నియమించుకొని వారికి నెలకు 2000 నుండి 6000 రూపాయలు వరకు చెల్లిస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తూ గిరిజన విద్యార్థుల జీవితాన్ని సర్వనాశనం చేస్తున్నారు.లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటూ పాఠశాలలకు వచ్చి పాఠాలు చెప్పకుండా సొంత గ్రామాల్లో ఉంటూ సొంత పనులు చక్కబెట్టుకోవడం ఎంతవరకు సబబని విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు,విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు.గ్రామాలకు వెళ్లి ఉపాధ్యాయుల విధులను పర్యవేక్షిస్తూ.. దుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులపై చర్యలు చేపట్టవలసిన మండల విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం వలన అనంతగిరి మండలంలోని మారుమూల గ్రామాల్లో పాఠశాలలు ఉపాధ్యాయులు దర్జాగా విధులకు ఎగనామం పెడుతున్నట్లు విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. ఉన్నతాధికారులు కూడా ఏనాడు ఆయా గ్రామాలను సందర్శించకపోవడంతో తమకు ఎవరు ఏమి చేస్తారలే అనే ధీమాతోనే కొంతమంది ఉపాధ్యాయులు తరచు వీధులకు గైర్హాజరవుతున్నారని కూడా గిజన సంఘాల నాయకులు చెప్పుకుంటున్నారు. ఇదిలా ఉండగా అనంతగిరి మండలంలోని మారుమూల గ్రామాల్లో విధులకు డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయుల నుండి మండల విద్యాశాఖ అధికారి నెల నెల జీతాలలో కమీషన్లను కూడా తీసుకుంటున్నట్లు ఈ ప్రాంతాలలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉపాధ్యాయులు డుమ్ము కొడుతూ.. అనధికార వాలంటీర్ల నియమించుకుంటూ విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్న ఎంఈఓ ఎందుకు పట్టించుకోవడంలేదని పలుపురు మండిపడుతున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనంతగిరి మండలంలోని మార్మూల గ్రామాల్లో పాఠశాలలకు విధులకు డుమ్మా కొడుతూ సొంత పనులు చక్క పెట్టుకుంటున్న ఉపాధ్యాయుల జాబితాపై ఆరా తీసి తగు చర్యలు తీసుకోవాలని.. గిరిజన విద్యా వ్యవస్థను మెరుగుపరిచి తల్లిదండ్రుల ఆశలకు జీవం పోయారని ప్రజాసంఘాల నేతలు, గిరిజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.స్పందించని పక్షంలో మన్యం విద్యా వ్యవస్థ నీరుగారి పోతుందని విద్యార్థుల జీవితాలు చీకటిమయం అవుతాయని వారంతా విచారం వ్యక్తం చేస్తున్నారు.













# పదవీ విరమణ సన్మాన కార్యక్రమం

## - సన్మాన గ్రహీత ఎం.ప్రభావతికి ఘన సత్కారం.
## - ఉమెన్ అండ్ చైల్డ్ డెవెలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీదేవి.





**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని వారి శేష జీవితం నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో కొనసాగాలని అనంతపురం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ శ్రీదేవి అకాంక్షించారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని డ్వామా భవనం లో జరిగిన అంగన్వాడీ ప్రాజెక్టు ఆఫీసర్ ఎం ప్రభావతి. పదవీ విరమణ సన్మాన కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సిడిపిఓ పద్మావతి పలువురు జిల్లాలోని సిడిపిఓ లు కి హజరై మాట్లాడారు. అంగన్వాడీ సంస్థలో వివిధ హెూదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరి మన్నలను పొందారని అన్నారు. సూపర్ వైజర్లు మాట్లాడుతూ.. మాకు ఒక అమ్మలాగా సలహాలు, సూచనలు ఇస్తూ అనుకూలంగా ప్రాజెక్టులో చేసిన సేవలు చిరకాలం గుర్తు ఉంటాయాని కంటతడి బెట్టారు. అనంతరం కేక్ కట్ చేసి పూల మాలాలు, షాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ఆర్మీ అటాచ్మెంట్ క్యాంపుకు నలుగురు ఎంపికైన ఎన్సిసి క్యాడేట్లు



**అక్షర విజేత రాయదుర్గం**

రాయదుర్గం మండలంలోని ఆర్మీ అటాచ్మెంట్ క్యాంపు, సికింద్రాబాద్ కు కే.టి.యస్ ప్రభుత్వకళాశాల నుండి నలుగురు ఎన్సిసి క్యాడేట్లు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్మీ అటాచ్మెంట్ ఎంపికైన ఎన్.సి.సి క్యాడేట్లు పది రోజులపాటు ఆర్మీ శిక్షణ తీసుకుంటారని ,కళాశాల నుండి ఆర్మీ అటాచ్మెంట్ క్యాంపు కు ఎంపిక కావడం మంచిపరిణామమనీ,కళాశాలలో ఎన్.సి. సి స్థాపించిన కొద్ది రోజుల్లోనే ఎన్సిసి క్యాడెట్లు వివిధ యన్.సి.సి. క్యాంపులకు ఎంపిక కావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికయిన వారికి ఎన్సిసి సి.టి.ఓ. జక్కల కిరణ్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు మరియు అధ్యాపక బృందం వారికి అభినందనలు తెలిపారు

## 93 పరిశ్రమల యూనిట్లకు 8.43 కోట్ల సబ్సిడీ మంజూరుపరిశ్రమల అభివృద్ధికి ఔత్సాహికపారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండిజిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**అక్షరవిజేత. నంద్యాల :**

జిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పించే నూతన పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పరిశ్రమల మేనేజర్ శ్రీనివాస యాదవ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ రాజమహేంద్రనాథ్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి సంబంధిత అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసేందుకు ఔత్సాహికపారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో 93 పరిశ్రమల యూనిట్లకు 8.43 కోట్ల రూపాయల సబ్సిడీ మొత్తాన్ని మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలు స్థాపించే ఎంటర్ప్రీనర్స్ కు సంబంధించి పెండింగులో వున్న 8 యూనిట్లను పరిశీలించి మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్, స్టాండ్ అప్ ఇండియా కింద నిర్దేశించిన 66 యూనిట్ల లక్ష్యం మేర యూనిట్ల నెలకొల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు సంబంధించి బ్యాంకులకు పంపిన 119 దరఖాస్తులలో 21 యూనిట్లు మంజూరు చేసినట్లు లీడ్ డిస్టిక్ మేనేజర్ జిల్లా కలెక్టర్ నివేదించగా అందరినీ సమన్వయం చేసుకొని నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎమ్ఎస్ఎమ్ఈ యూనిట్ల స్థాపన కొరకు స్వీకరించిన దరఖాస్తులను నిర్దేశిత గడువు లోపు పరిష్కరించే విధంగా బ్యాంక్ అధికారులకి ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎగుమతులకు సంబంధించి సంస్థ లేకపోవడం వల్ల జిల్లా రెవెన్యూ అంతా కృష్ణపట్నం పోర్టుకు వెళుతుందని ఈ ప్రాంతంలో సంబంధిత సంస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీల కొరకు ప్రత్యేక ఎమ్ఎస్ఎమ్ఈ పార్కు ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. అర్బన్ డెవలప్మెంట్ చార్జెస్ ల్యాండ్ కన్వర్షన్, రెవెన్యూ లో ఎస్సీ, ఎస్టీ ఎంటర్ప్రెన్యూర్ లకు వంద శాతం రియంబర్స్మెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ ఎంటర్ప్రెన్యూర్ లకు సంబంధించి నూతన పరిశ్రమల ఏర్పాటులో విద్యుత్ ఇన్స్టాలేషన్ చార్జెస్ ట్రాన్స్ఫార్మర్స్ భారంగా ఉన్నాయని వాటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో రుణాల మంజూరు కొరకు ప్రత్యేకమైన దినాన్ని కేటాయించవలసిందిగా కమిటీ సభ్యులు కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధ్యక్షుడు రామలింగారెడ్డి భూగర్భ జల శాఖ డిడి రఘురాం ఆర్టీవో శివారెడ్డి, డిపిఓ మంజులవాణి తదితర అధికారులు పాల్గొన్నారు






## శ్రీశైలఆలయానికి బంగారు పూలు విరాళం



**అక్షరవిజేత, శ్రీశైలం :**

శ్రీశైలం మహాక్షేత్రానికి శుక్రవారం కర్నూల్ కు చెందిన బి.సి. శివకుమార్ 108 బంగారు పూలను విరాళంగా సమర్పించారు.అమ్మవారి ఆలయప్రాంగణములోని ఆశీర్వచనమండపంలో దాతలు వీటిని సీనియర్ వేదపండితులు గంటి రాధకృష్ణ, పర్యవేక్షకులు కె. అయ్యన్న, అమ్మవారి ఆలయం ఇన్స్పెక్టరు కె. మల్లికార్జున, సంబంధిత గుమాస్తా ఎం. సావిత్రిలకు అందజేశారు.ఈ బంగారు పూల మొత్తం పరువు 19 గ్రాములు. అనంతరం వీరికి తగు రశీదు మరియు వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయబడ్డాయి.


## యువతతోనే దేశ అభివృద్ధి సాధ్యం: కలెక్టర్ వినోద్ కుమార్

**అక్షర విజేత రాయదుర్గం**



యువత దేశ పురోగతికి వెన్నెముక అని, వారి శక్తి సామర్థ్యాలతో సాధ్యమవుతుందని అనంతపురం కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో క్రీడా శాఖ, భారత ప్రభుత్వం కార్యాలయాన్ని సందర్శించారు. నెహ్రూ యువ కేంద్ర నిర్వహిస్తున్న యువ ఉత్సవ్, యూత్ పార్లమెంట్, స్పోర్ట్స్ మీట్స్, యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రామ్స్ గురించి తెలుసుకున్నారు.ఫోటో రైట్ అప్మాట్లాడుతున్న అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.

## ముఖ్యమంత్రికి రూ. 50 లక్షల చెక్ అందజేసిన
## - ఎమ్మెల్యే శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు



**అక్షర విజేత రాయదుర్గం**

కళ్యాణ్ దుర్గం :- గత కొన్ని రోజులుగా విజయవాడ ప్రాంతంలో వరదలతో అతలాకుతలమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తన వంతుగా ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 50 లక్షల చెక్కును విజయవాడలో శుక్రవారం ముఖ్యమంత్రికి కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు అందజేశారు. వరద బాధితులకు ప్రతి ఒక్కరు సాయం చేసి ఆదుకోవాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు కోరారు.

## వినాయక మట్టి విగ్రహాలను పంపిణి చేసిన జనసైనికులు...

**అక్షర విజేత కోటనందూరు.**

పవన్ కళ్యాణ్ ఆశయ స్ఫూర్తితో తుని జనసైనికులు పర్యావరణం పరిరక్షణకు నడుం బిగించారు.రసాయనిక రంగులతో తయారు చేసేవిగ్రహాల వల్ల పర్యావరణానికి పెను ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది.ఈనేపథ్యంలో వినాయక చవితి ఉత్సవాలకు రంగుల విగ్రహాలకు బదులు మట్టి విగ్రహాలను వినిగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.అంతే కాదు తునిలో జనసైనికులు భక్తులకు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో జనసేన నాయకులు వంగలపూడి నాగేంద్ర,చోడిశెట్టి భాస్కర్,జనసేన శివ,ఇందుగబల్లి శ్రీను గుండా రమణ,పావడ నరేష్,నల్ల మట్టి రాము,కొజ్జారపు ఆనంద్,డాన్ నరేష్, ఎస్కే దుర్గా తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి ప్రభుత్వం హయంలో ఇండ్ల స్థలాల భూసేకరణలో 34 కోట్ల రూపాయలు

# అవకతవకలపై విచారణ కు ఆదేశించిన.........

## టిడిపి పొలిటి బ్యూరో సభ్యుడు రామకృష్ణుడు.

**అక్షర విజేత**

వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయంలో ఇండ్ల స్థలాల భూ సేకరణ, ఇంటి స్థలాల్లో మట్టి ఫిల్లింగ్ పేరిట తుని నియోజకవర్గంలో 34 కోట్ల రూపాయలు మేర అవకతవకలు జరిగినట్టు దీనిపై తక్షణ విచారణ జరిపి రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు, తుని, తొండంగి, కోటనందూరు మండలాల తహాసిల్దారులకు ఆదేశాలు జారీ చేశారు. తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడుతూ వైకాపా నేతల భూ దురాక్రమణలు ఇండ్ల స్థలాల్లో మట్టి ఫిల్లింగ్ లో కోట్లాది రూపాయల మేర జరిగిన దోపిడి చిట్టాను బయటపెట్టారు. తుని నియోజకవర్గంలో ఫ్రీ ఓల్డ్ ఉన్న భూముల వివరాలు ప్రస్తుత పొజిషన్, దురాక్రమణ జాబితా రెండు రోజుల్లో ఇవ్వాలని అన్నారు.అధికారులు తూతూ మంత్రముగా దర్యాప్తు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే సిఐడి దర్యాప్తు కోరుతామన్నారు. భూసేకరణలో కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు తన దగ్గర సమాచారం ఉందని యనమల చెప్పారు. నియోజకవర్గంలో ఎంత భూమిని సేకరించారు ఎకరానికి ఎంత చెల్లింపులు జరిగాయి అనే అంశంపై కూడా ఆరా తీశారు. ఎకరానికి 30 లక్షల వరకు చెల్లింపులు జరిగాయని అధికారులు బదులిచ్చారు. దీనిపై స్పందించిన యనమల ఇండ్ల స్థలాలకు భూములు ఇచ్చిన రైతులకు కేవలం ఐదు లక్షలు మాత్రమే ఇచ్చారని, మిగిలిన మొత్తం ఎవరు దోచుకున్నారో దర్యాప్తు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని యనమల స్పష్టం చేశారు. రైతుల నుండి దోచేసిన సొమ్మును రికవరీ చేసి రైతులకే చెల్లించాల్సిన అవసరం ఉందని అన్నారు. మట్టి ఫిల్లింగ్ లో కోట్లాది రూపాయల ప్రజాధనం లూటీ అయిన



విషయాన్ని గుర్తించిన యనమల, మట్టి ఫిల్లింగ్ కు ఎంత మొత్తం చెల్లించారో, ఏ శాఖ నుంచి ఎవరికి బదిలీ అయ్యాయి అన్న విషయంపై నిగ్గు తేల్చాలని యనమల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఫ్రీ ఓల్డ్ భూములలో ఆక్రమణలు తొలగించి పేదలకు ఇవ్వాలని, లూటీ జరిగిన 34 కోట్ల ప్రజాధనాన్ని రెవెన్యూ రికవరీ యాక్టు క్రింద వసూలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఉప్పుటేరులో చేపల చెరువుల లైసెన్సులను

# తక్షణమే రద్దు చేయాలిని అధికారులకు ఆదేశాలు.......

## టిడిపి పొలిటి బ్యూరో సభ్యుడు యనమల.

**అక్షర విజేత కోటనందూరు.**

సేద్యపు నీటి అవసరాలు,ప్రజల మంచినీటి అవసరాలు తీర్చే ఉప్పుటేరులో చేపల చెరువుల లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడుఅధికార్లను శుక్రవారం ఆదేశించారు.తుని మండలం తేటగుంటలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో యనమల నిర్దుష్టమైన ఆదేశాలు ఇచ్చారు.తొండంగి మండలం కోదాడ లోని ఉప్పుటేరు ట్యాంక్ ఆక్రమణలపై ఇటీవల యనమలకు స్థానికులు పిర్యాదు మేరకు నిజనిర్ధారణ కమిటీ పరిశీలన చేసి ఆక్రమణలను నిర్ధారించింది.ఈనేపథ్యంలో ఇవాళ ఆర్డీవో సీతా రామారావు,తహాశీల్దార్ మురార్జీతో సమీక్షించి ఉప్పుటేరు గర్భంలో ఉన్న చేపల చెరువుల లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించారు.సేద్యపునీరు, మించి నీటి అవసరాలకు అనుగుణంగా ఉప్పుటేరును వినియోగించాలన్నారు.చేపల చెరువులు తిష్ట వేయడం వల్ల మంచినీరు కలుషితమై ఇటీవల కొన్ని గ్రామాల్లో



డయేరియా ప్రబలిన విషయాన్ని అధికారులకు గుర్తుచేసారు.మరో వైపు ఎస్ఈజడ్ భూముల వ్యవహారాన్ని ప్రస్తావించిన రామకృష్ణుడు రైతులు, పరిశ్రమల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి పరిహారం చెల్లించాలని సూచించారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

# అపోహలు, అసత్య ప్రచారాలను నమ్మొద్దు

**చవితి, నిమజ్జన వేడుకలపై ప్రత్యేక నిఘా**

**ఐక్యమత్యంతో ఉంటే శాంతి వాతావరణం**

**దొంగలు ఉంటారు జాగ్రత్తగా ఉండండి**

**బనగానపల్లె టౌన్ సిఐ ఎన్ కృష్ణయ్య యాదవ్**

**అక్షర విజేతబనగానపల్లె సెప్టెంబర్ 6 :**

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని బనగానపల్లె టౌన్ సిఐ కృష్ణయ్య యాదవ్ సూచించారు. శుక్రవారం నాడు బనగానపల్లె పట్టణంలోని టౌన్ సిఐ కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని రక్షకభటుల కార్యాలయంలో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హిందూ ఉత్సవ సమితి సభ్యులు, ముస్లిం మత పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ వచ్చే వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.చవితి, నిమజ్జన ఉత్సవాలలో కొందరు ఆకతాయిలు సృష్టించే వధంతులు, అసత్య ప్రచారాలను నమ్మొద్దన్నారు. బనగానపల్లె అంటేనే మతసామరస్యతను చాటుతుందని, దానిని అందరు కాపాడుకోవాలన్నారు. అదేవిధంగా వినాయకులు ప్రతిష్టించే వారు అనుమతులు పొందాలన్నారు. మండపాల వద్ద డీజే, సౌండ్ లతో ఇతరులను ఇబ్బందులు పెట్టరాదన్నారు. నిమజ్జనం రోజున వినాయకులను త్వరగా తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. త్వరగా తరలిస్తేనే అందరు వినాయకులను చూస్తారని అన్నారు. వినాయక ఉత్సవాలపై సీసీ నిఘా, వాలంటీర్ల పర్యవేక్షణ ఉంటుందన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే చర్యలు తప్పవన్నారు. ప్రజా ప్రతినిధులు, ఉత్సవ సమితి ప్రతినిధులు, రాజకీయ నేతలు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా జరుకోవాలన్నారు. ఉత్సవాలకు వచ్చే మహిళలు భక్తులు జాగ్రత్తగా ఉండాలని ఇంట్లో విలువైనటువంటి ఆభరణాలు ఉంచి



అజాగ్రత్తగా ఉండకూడదని దొంగలు ఉంటారు జాగ్రత్త వహించాలని భక్తులకు ప్రజలకు సీఐ కృష్ణ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గణేశ్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు ప్రపంచార్యవైశ్య నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, అధ్యక్షులు మల్లారెడ్డి, టీచర్ నాగరాజు, లాయర్ నాగేంద్రారెడ్డి, బురానుద్దీన్, అమ్మ బా, రాయలసీమ సలాం, యాగంటి పల్లె సుధాకర్, బలరాం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## చిరుత దాడితో ఆవు దూడ మృతి



**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

కళ్యాణ్ దుర్గం మండలంలోని బొచ్చుపల్లి గ్రామానికి చెందిన దాదాపీరా సొంత పొలంలోనే గుడిసె వేసుకొని ఆవులు మేపుతున్నాడు. గురువారం రాత్రి ఒక ఆవు దూడను చిరుతపులి ఎత్తుకెళ్లి చంపి తినేసింది. ఉదయం దాదాపీరా ఆవు దూడ వెతకడంతో చిరుత తినేసిన ఆవు దూడ కళేబరం కనిపించడంతో వ్యక్తి ఆవేదన చెందాడు. చిరుత దాడులతో మూగజీవాలు చనిపోవడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

## చిరుత దాడిలో ఆవు దూడ మృతి..

## భయాందోళనలో ప్రజలు..

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

అనంతపురం: జిల్లాలోని కళ్యాణదుర్గం మండలంలో చిరుత పులి కలకలం రేకెత్తించింది. చిరుతపులి దాడిలో ఆవుదూడ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. విట్లంపల్లిలో తెల్లవారుజామున రైతు కేశవ దొడ్లో ఆవు దూడ పై చిరుత పులి దాడి చేసింది. దూడను పులి చంపుకుతింది. అనంతరం చిరుతపులి ఆవుపై దాడికి యత్నించగా తప్పించుకొని గ్రామంలోకి పరుగులు తీసింది. తెల్లవారుజామున రైతు దొడ్లో చూడగా అవుదూడపై చిరుత దాడి చేసి చంపినట్లు రైతులు గుర్తించారు. దీంతో రైతు కేశవ అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాడు. పులి సంచారంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. కొద్దిరోజుల క్రితం బర్రె దూడపై జరిగిన దాడి మరవకముందే మరోసారి ఆవుదూడపై చిరుత పంజా విసిరింది. అనంతపురం జిల్లా శెట్టూరు మండలంలోని బొచ్చుపల్లి గ్రామానికి చెందిన దాదాపీరా సొంత పొలంలోనే గుడిసె వేసుకొని ఆవులు మేపుతున్నాడు.ఉదయం పొలం దగ్గరకు వెళ్లగానే.. ఆవుదూడ వెనుకభాగంలో చిరుత దాడి చేయడంతో అవయవాలన్నీ బయటపడి మృతి చెందినట్లు గమనించాడు. దీంతో వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఆవు దూడకు గాయాలైన తీరును పరిశీలించారు. చిరుత దాడిలోనే మృతి చెందినట్లు అటవీశాఖ ధ్రువీకరించారు. రైతు ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.







# ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేయాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వారి సారధ్యంలో జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నాం - జెడ్ పి చైర్మన్
- ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో భాగంగా 100 రోజుల ప్రణాళికలో ఇళ్ల నిర్మాణాల పూర్తికి చర్యలు చేపడుతున్నాం
- ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక రీచ్ ల నందు మాత్రమే ఇసుకను వినియోగదారులు తరలించాలి: జిల్లా కలెక్టర్

**అక్షర విజేత, చిత్తూరు బ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి వారి సారధ్యం లో జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నామని జిల్లా పరిషత్ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పేర్కొన్నారు.శుక్రవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ సమావేశపు మందిరం నందు జెడ్ పి చైర్మన్ అధ్యక్షతన ప్రారంభం కాగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ విచ్చేయ గా వీరితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ... లతో పాటు... తిరుపతి ఎం పి గురుమూర్తి, ఎం ఎల్ సి లు భరత్, చంద్ర శేఖర్ రెడ్డి,.... చంద్రగిరి, జీడి నెల్లూరు, తిరుపతి, పూతలపట్టు శాసనసభ్యులు పులివర్తి నాని, డా.థామస్, ఆరణి శ్రీనివాసులు, కె. మురళీమోహన్ లు పాల్గొన్నారు. వీరితో పాటు జెడ్ పి వైస్ చైర్మన్ రమ్య, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, జెడ్ పి సి ఈ ఓ గ్లోరియా, తిరుపతి డి ఆర్ ఓ పెంచల కిషోర్, జెడ్ పి టి సి లు, ప్రత్యేక ఆహ్వానితులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా కు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...లి గౌ.రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ వారి సారథ్యం లో చిత్తూరు జిల్లా ను ప్రగతి పథంలో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా విధులు మంజూరు చేయడం జరిగిందని, అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆములు పరిచే విదంగా చిత్తూరు అన్నమయ్య తిరుపతి జిల్లా కలెక్టర్లు కృషి చేస్తున్నారని తెలిపారు.

**- జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..**

ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో భాగంగా 100 రోజుల ప్రణాళికలో ఇళ్ల నిర్మాణాల పూర్తికి చర్యలు చేపడుతున్నామని తెలుపారు. ప్రభుత్వం తీసుకొనివచ్చిన నూతన ఇసుక విదానం-2024 మేరకు జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఇసుక స్టాక్ యార్డు ల నుండి ఇప్పటి వరకు 70 వేల మెట్రిక్ టన్నులు వినియోగదారులకు అందించడం జరిగిందని 2 డిపోల యందు 1,13 వేల టన్నుల ఇసుక జిల్లాలో అందుబాటులో ఉందని కమర్షియల్ వినియోగానికి కాకుండా ఇసుక వినియోగ దారులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**- ఈ సమీక్షలో భాగంగా తిరుపతి ఎం పి మాట్లాడుతూ..**

క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణకు సంబంధించి పింక్ బస్సు ద్వారా ప్రాథమికంగా పరీక్షలు నిర్వహించిన వారికి వ్యాది నిర్ధారణ తరువాత దాని నుండి బయట పడేందుకు పూర్తి వైద్య సేవలు అందించాలని దేశవ్యాప్తంగా క్యాన్సర్ వ్యాది భారీన పడి చనిపోతున్నారని, దీనిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సభ దృష్టికి తీసుకొని వచ్చారు. ఇందుకు తిరుపతి డి ఎం %ఌ% హెచ్ ఓ సమాధానమిస్తూ.. పింక్ బస్సు ద్వారా వ్యాది నిర్ధారణ చేసిన వారికి మెరుగైన వైద్య సేవలు అంధిస్తున్నామని తిరుపతి డి ఎం హెచ్ ఓ శ్రీ హరి వివరించారు.

**- ఎం ఎల్ సి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 101 పి హెచ్ సి లలో ప్రతి పి హెచ్ సి లలో ఇద్దరు డాక్టర్లు ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు.

**- జి డి నెల్లూరు శాసన సభ్యులు డా. థామస్ మాట్లాడుతూ**

నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ని పి హెచ్ సి లలో పని చేసే డాక్టర్లు ఆలస్యంగా రావడం మధ్యాహ్నం మూడు గంటల కల్లా వెళుతున్నారని, ఏదైనా ఆరోగ్య సమస్యల తో ప్రజలు వస్తే సి యం సి కి వెళ్లాలని రోగులను పంపిస్తున్నారని తెలిపారు. పీ హెచ్ సి ల లో ల్యాబ్ సరిగా పనిచేయడం లేదని ఇందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

**- చంద్రగిరి నియోజకవర్గం శాసనసభ్యులు పులివర్తి నాని మాట్లాడుతూ** పాకాల ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని, ఏదైనా చిన్న సమస్య వస్తే కొత్త కోటకు వెళ్ళవలసి వస్తుందని తెలిపారు. పూతలపట్టు నాయుడుపేట హైవే కి సంబంధించి తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగు తుంటాయని, హైవే పక్కన ఎక్కడ ప్రభుత్వం ఆసుపత్రి లేదని, హైవే పక్కన ఆసుపత్రి ఏర్పాటు చేయాలని రోడ్డు ప్రమాదాలకు గురైన వారు అంబులెన్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు.విద్యాశాఖ సమీక్షలో భాగంగా ఎం ఎల్ సి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..లి పాఠశాలల్లో టీచర్ల సర్దుబాటుకు సంబందించి ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా

## జిల్లా కలెక్టర్ స్పందిస్తూ..

మండలాన్ని యూనిట్ గా తీసుకొని ఉపాధ్యాయుల సర్ధుబాట్లు చేయడం జరిగిందని. ఇంకా అవకాశం ఉన్నచోట చర్యలు తీసుకుంటామన్నారు. మనబడి-మన భవిష్యత్తు కార్యక్రములో భాగంగా ఎంపికైన పాఠశాలలో అసంపూర్ణంగా పనులు జరుగుతున్న కారణంగా విద్యార్థులకు సరైన భద్రత కల్పించాలని పనులు జరుగుతున్న పాఠశాలలో పిల్లలు ఆ ప్రాంతానికి వెళ్ళకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. గత 10వ తరగతి పరీక్షా ఫలితాలలో తిరుపతి, చిత్తూరు జిల్లాలో ఉత్తీర్ణతా శాతానికి అన్నమయ్య జిల్లాలో ఉత్తీర్ణతా శాతానికి చాలా వ్యత్యాసం కలదని అందుకు గల కారణాలను వివరించాలని కోరారు. ఇందుకు విద్యాశాఖా అధికారులు వివరిస్తూ.. పనులు జరుగుతున్న పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని సమగ్ర శిక్ష ఏ పి సి వివరించారు. 10వ తరగతిలో అన్నమయ్య జిల్లాలో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉండడానికి కారణం కొంతమంది పిల్లలు పాఠశాలకు రాకపోవడంతో పాటు చదువు పట్ల ఆసక్తి చూపడం లేదని అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారులు వివరించారు.

**- చంద్రగిరి నియోజకవర్గం శాసనసభ్యులు పులివర్తి నాని మాట్లాడుతూ**

చంద్రగిరి నియోజకవర్గంలోని మనబడి మన భవిష్యత్తుకు సంబంధించి పాఠశాలల్లో జరిగిన పనులకు సంబంధించి పూర్తి వివరాలను తనకు అందజేయాలన్నారు.

**- జి డి నెల్లూరు శాసన సభ్యులు డాక్టర్ థామస్ మాట్లాడుతూ అక్షరాశ్యత**

తక్కువగా ఉన్న నియోజకవర్గం లో నవోదయ స్కూల్ ఏర్పాటు చేయాలని,నియోజకవర్గం లో ఉపాధ్యాయుల కొరత ఉందని వెంటనే అవసరమైన చోట్ల ఉపాధ్యాయులను నియమించాలన్నారు. వ్యవసాయ శాఖ సమీక్షలో భాగంగా వేరుశెనగ పంటకు ప్రత్యామ్నాయ పంటలు వేసేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు అధికారుల దృష్టికి తీసుకుని రాగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 80 శాతం ప్రత్యామ్నాయ పంటలో భాగంగా ఉలవాలను అంధించామని రైతు సేవా కేంద్రాలలో ఎరువులకు కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ వివరించారు.

**- ఉద్యానవన శాఖ సమీక్షలో భాగంగా జి డి నెల్లూరు శాసన సభ్యులు డాక్టర్** థామస్ మాట్లాడుతూలి మండల, నియోజకవర్గ స్థాయి లో డ్రిప్ ఇరిగేషన్, ఉద్యాన పంటల సాగు పై రైతులకు అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఉపాది హామీ పథకానికి వ్యవసాయ రంగాన్ని అనుసంధానం చేయాలని సభ్యులు కోరారు. నియోజకవర్గం లో యువతకు ఉపాధి లేక చెన్నై, బెంగుళూరు కు వెల్లుతున్నారని జి డి నెల్లూరు, పూతలపట్టు, చిత్తూరు నియోజకవర్గాల పరిధిలో పరిశ్రమల హబ్ ఏర్పాటు చేయాలని, పరిశ్రమ లకు ఏర్పాటు కు అవసరమైన భూమిని అందజేయడం జరుగుతుందన్నారు.. .గ్రామీణ నీటి సరఫరా మరియు హౌసింగ్ కు సంబంధించిలి - పూతలపట్టు శాసన సభ్యులు కె. మురళీమోహన్ మాట్లాడుతూలి నియోజక వర్గంలో బోర్లు వేయడం జరిగిందని కాని దానికి విద్యుత్ కనెక్షన్ లేక నిరుపయోగంగా ఉన్నాయని వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే పనులు గుర్తించి వాటిని అమలుపరిచినచో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అదేవిధంగా ప్రభుత్వాన్ని కూడా మంచి పేరు ఉంటుందని తెలిపారు. గృహ నిర్మాణాలకు సంబంధించి అసౌకర్యంగా ఉండే చోట్ల గృహాలు మంజూరు చేయడం జరిగిందని, గృహాలు మంజూరైన వారు నిర్మించు కోలేని పరిస్థితిలో ఉన్నారని కాబట్టి అనువైన ప్రాంతంలో గృహాలు మంజూరు చేసి నిర్మించే వాళ్ళని సంబంధిత అధికారులు ఆదేశించారు. బంగారుపాలెం మండలంలో భారీ వాహనాల ద్వారా మట్టి తరలించడం వల్ల గ్రామీణ రోడ్లు పాడవడంతోపాటు చెరువు కట్టలు పాడుఅవుతున్నాయని, రాబోయే రాబోయే వర్షాలు ఎక్కువగా పడితే గ్రామాలు మునిగిపోయే పరిస్థితి ఉన్నదని, మట్టిని తరలించే వారిపై విచారణ చేపట్టే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. కలుషిత నీరు తాగడంతో దయేరియా కారణంగా 400 కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమై పనిచేయడంతో సమస్య పరిష్కారమైనదని, నీరు కలుషితం కాకుండా పైప్ లైన్ ను సక్రమంగా ఏర్పాటు చేయాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులకు సూచించారు.

**- తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు మాట్లాడుతూలి తిరుపతి** నియోజకవర్గంలో గతంలో మంజూరు చేసిన 20,534 గృహాలకు సంబంధించి ఎక్కడెక్కడ ఉన్నాయి ఎవరెవరికి ఇచ్చారన్న వివరాలు అందజేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారి అందజేయాలని తెలిపారు.

**- జి డి నెల్లూరులో గతంలో ఇండ్లు నిర్మించిన మౌలిక వసతులు** కల్పించాలనినియోజకవర్గం లోని గృహ నిర్మాణాలకు సంబంధించి చాలా వరకు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పూర్తి చేసుకోవడానికి తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. వెదురు కుప్పం, కార్వేటి నగర మండలాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ గారు నిధులు మంజూరు చేయడం జరిగిందని సందర్భంగా నియోజకవర్గం తరఫున కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.

## -చంద్రగిరి నియోజకవర్గంలో మంజూరైన గృహాలు, లే ఔట్లు సంబంధించి

పూర్తి వివరాలు అందజేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను సూచించారు మరియు తొండవాడలో భూ సేకరణలో అవకతవకలు జరిగాయని బినామీల పేర్లతో గతంలో ఇండ్లు మంజూరు చేశారని, వీటన్నింటినీ పరిశీలించాలని, 15వ ఫైనాన్స్ కింద మంజూరు కాబడ్డ నిధులను ప్రయారిటీ ప్రకారం పెండింగ్ బిల్లులను కూడా మంజూరు చేయాలని చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని కోరారు. ఈ అంశాలపై ఛైర్మన్, కలెక్టరు స్పందిస్తూ.. ఆర్థిక సంఘం నిధులను ప్రయారిటీ ప్రకారం పెండింగ్ బిల్లులను కూడా మంజూరు చేయాలని దేశాలిచ్చామని ఛైర్మన్ తెలిపారు. - ఇండ్ల నిర్మాణాల పూర్తికి 100 రోజుల ప్రణాళికలో భాగంగా చర్యలు చేపడుతున్నామని, ఇంటి నిర్మాణ బిల్లులకు నిధుల కొరత లేదని, వీటి నిర్మాణానికి ఇసుక సరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేదని కమర్షియల్ కి ఇసుకను వినియోగించకుండా చూడాలని అధికారులకు తగాదేశాలు ఇచ్చామన్నారు కలెక్టర్ .సమీక్షా సమావేశంలో చర్చించిన అన్ని అంశాలపై తగు ఆదేశాలు సంబంధిత శాఖలు ఇవ్వడం జరుగుతుందని, జిల్లాను అభివృద్ధి పథంలో పయనింప చేసేందుకు ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ముందుకు వెళ్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన సంబందించిన శాఖల అధికారులు పాల్గొన్నారు.









# సీఎం చంద్రబాబు చొరవతోనే వేగంగా కేంద్రం సాయం: ప్రత్తిపాటి

## సీఎం ఆదేశాల మేరకు ఆఖరి బాధితుడికి కూడా సహాయం చేరేలా చూస్తున్నాం: ప్రత్తిపాటి

## విజయవాడలో సహాయ చర్యలు పర్యవేక్షించిన ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట

సీఎం చంద్రబాబు చొరవ, ప్రయత్నంతోనే శరవేగంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి సాయం అందుతోందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారా వు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానిదే ఈ ఘనత అని స్పష్టం చేశారు. విజయవాడ వరద విలయం జరిగిన మొదటిరోజు నుంచి ముఖ్యమంత్రి కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సాయాన్ని తీసుకుంటున్నారని, ఇప్పుడు స్వల్ప వ్యవధిలోనే కేంద్రమంత్రులు పర్యటించడం, కేంద్రం ఆర్థికసాయం కూడా ప్రకటించడం అన్నీ మరొకరికి సాధ్యమయ్యేవే కావన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ పరిధిలో 4వ రోజూ ఆయన వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలు పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగానికి సూచనలు, సలహాలు ఇస్తూ బాధితులకు సకాలంలో సాయం అందేలా చూశారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యల్ని పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శుక్రవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సితార జంక్షన్, జోజినగర్, కబేళా సెంటర్, రోటరీనగర్, దాశరథి వీధి, మిల్క్ ఫ్యాక్టరీ రోడ్డు, తదితర ప్రాంతాల్లో బాధితులకు అందుతున్న సాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట్ల బాధితులకు ఆహారం, నీళ్లు అందేలా దిశానిర్దేశం చేస్తూ ముందుకు సాగారు. ముంపు ప్రాంతాల్లో ట్రాక్టర్‌పై తిరుగుతూ బాధితుల నుంచి సమస్యలు, అందుతున్న సాయాన్ని అడిగి తెలుసుకున్నారు. వరద బాధితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలను పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. బాధితుల నుంచి అందుతున్న ఫిర్యాదులు ఎప్పటికప్పుడు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేశారు. వరద బాధితులకు ఆహారం, తాగునీటి ప్యాకెట్లు అందుతున్న తీరుపై స్వయంగా పర్యవేక్షించారు. ప్రతి ఇంటికి నిత్యావసర సరుకులు అందేలా చూస్తామని బాధితులకు భరోసా కల్పించారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించారని.. సహాయ చర్యల్లో అలసత్వం వహిస్తే ఎవర్నీ ఉపేక్షించవద్దనీ చెప్పారన్నారు. అనంతరం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటనపై మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి దేశంలో అత్యంత సీనియర్ నేతగా ఉన్న చంద్రబాబు సమకాలీకులు ఆయన్నారు. వీరిద్దరూ ఈరోజు దేశంలో అనుభవజ్ఞులైన నేతలని, శివరాజ్‌సింగ్ చౌహాన్ 3సార్లు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసి ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉంటే, ఇక్కడేమో చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. చంద్రబాబు ఆ అనుభవం మొత్తాన్ని కష్టాల్లో ఉన్న ప్రజల కోసమే వెచ్చిస్తున్నారని, క్షణం తీరికలేకుండా నిద్రహారాలు మానేసి కలెక్టరేట్‌లో బస్సులోనే ఉంటూ పేద ప్రజల గురించి ఆలోచిస్తున్నారన్నారు. విపక్ష జగన్‌రెడ్డి మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా సాక్షి పత్రిక, ఛానెల్ ద్వారా దుష్ప్రచారం, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. విమర్శించడానికే సాక్షి పత్రిక, ఛానెల్ పెట్టుకున్నట్లు కనబడుతోంది తప్ప వాస్తవాలు ప్రచురించడం లేదన్నారు. కానీ జగన్‌రెడ్డి, ఆ పార్టీలో ఉండే ఒకరిద్దరు విమర్శలు చేస్తున్నారు తప్ప ప్రజలంతా చాలా సంతోషంగా ఉన్నారన్న ప్రత్తిపాటి ప్రజలే తమకు అన్ని సేవలు అందుతున్నాయని చెబుతున్నా రన్నారు. జరిగిన నష్టంపై ఆదుకోవాలనే వారు అడుగుతున్నారని, ఆ దిశగా కూడా చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. బీమా కంపెనీల ద్వారా, ప్రభుత్వపరంగా ఎలా వీలైతే అలా ఆర్థిక సాయం చేయాలనే ఆలోచన చేస్తున్నారన్నారు. దాతలూ స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారని, ఏదొక విధంగా సహాయపడాలనే ఆలోచన ప్రతిఒక్కరిలో కలుగుతుందన్నారు. జగన్ రెడ్డి వారి చూసైనా కాస్త బుద్ధి మార్చుకుంటే మేలని హితవు పలికారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

# విజయవాడ వరద బాధితులకు శాంతినిలయం, ప్రార్థనా శక్తి సాయం



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట :గత కొన్ని రోజులుగా విజయవాడలో ఇబ్బందులు పడుతున్న వరద బాధిత కుటుంబాలకు సహాయం నిమిత్తం గురువారం 5 వ తారీఖు స్థానిక పురుషత్తమపట్నం దివ్య శాంతి నిలయం మరియు ప్రార్థనాశక్తి మినిస్ట్రీస్ హైదరాబాద్ వారి ద్వారా 12,000 వాటర్ బాటిల్స్, పులిహోర, బిస్కెట్స్, బ్రెడ్, పాలు, క్యాండిల్స్ పంపిణీ చేసిన్నట్టు శాంతినిలయం అధ్యక్షుడు బ్రదర్ నందమూరి క్రిస్టర్ తెలియజేసారు. శాంతినిలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక శాంతినిలయం యూత్ సభ్యులు మరియు క్రాస్ గాస్పెల్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు బ్రదర్ తెలగతోటి రత్నకుమార్, యూత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతినిలయం అధినేత బదర్ నందమూరి క్రిస్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు ప్రార్థనా శక్తి అధినేత శ్రీ చిక్కం ఇస్సాకు కృతజ్ఞతలు తెలియయజేశారు. ఈ కార్యక్రమంలో రాఫా అఖిల్ ఆడమ్స్, బ్రదర్ జె. చక్రవర్తి, బ్రదర్ జోసెఫ్, బ్రదర్ టి. రత్నకుమార్, మరియు విజయవాడ పాస్టర్లు దానియేలు, లూథర్ పాల్, ఎలీషా పాల్గొని సహాయాన్ని పంపిణీ చేశారు.

# సి పి ఎం ఆధ్వర్యంలో వరద బాధితులకు విరాళా సేకరణ



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట: సిపిఎం చిలకలూరిపేట పట్టణ కమిటీ ఆ ధ్వర్యంలో శుక్రవారం విజయవాడలో వరద ముంపు నకు గుర్రై సర్వం కోల్పోయిన వరద బాధి తులకు సహయార్థం విరాళాలు వసూలు చేశారు. పండరీపురం సిపీఎం కార్యాలయం నుంచి ఎన్.ఆర్.టి.సెంటర్ మీదుగా చౌత్ర సెంటర్,గడియా ర స్తంభం మీదుగా కళా మందిర్ సెంటర్ వరకు ప్ర తి వ్యాపారస్తులు,టి కొట్లను,ప్రజలను విరాలు సేకరణ ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు,సాతులూరిబు,పి.పద్మ,దుర్గాబాయ్,ఆంజనేయులు,నాగేశ్వరరావు,రాజు,పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పుస్తకాలు పంపిణీ



అక్షర విజేత రాయదుర్గం రాయదుర్గం పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ హైస్కూల్లో పాఠశాలలో ఆల్ రౌండర్ గా ఎన్నికైన విద్యార్థినిలకు రాజ్యాంగం కనీస అవగాహన ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ప్రచార కార్యదర్శి వేణుగోపాల్ రాయ్. బహుమతి పుస్తకాలు అందజేశారు ఆయన మాట్లాడుతూ పాఠంశాలు బోధించడం ఒక గురువులకు మాత్రమే సాధ్యమని పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేయడం ఒక వరం అన్నారు మా జీవితంలో తల్లిదండ్రులను గురువులను ఎప్పటికీ మరువవమని తెలిపారు

# వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీడి. నరసింహ కిషోర్



అక్షర విజేత, రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు, జిల్లా పోలీసు వారికి వారి కుటుంబ సభ్యులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఈ వినాయక చవితి మీకు మీ యొక్క కుటుంబ సభ్యులకు సకల శుభాలను కలగజేయాలని, మీ ఆందోళనలన్నింటినీ తొలగించి మీరు ఏ పని మొదలుపెట్టిన ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయం చేకూరాలని మరియు సుఖ సంతోషాలతో మీ కుటుంబ సభ్యులతో కలిసి ఈ వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.జిల్లాలో ఈ వినాయక చవితి వేడుకలు మరియు నిమజ్జన కార్యక్రమాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా పోలీసు వారికి సహకరించాలని, పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో చేసిన వినాయక ప్రతిమలను ప్రతి ఒక్కరూ పూజించాలని విజ్ఞప్తి చేసినారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి: కలెక్టర్



అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి

అనంతపురంలోని బుడ్డప్ప నగర్ లోని జిల్లా నెహ్రూ యువ కేంద్ర కార్యాలయాన్ని కలెక్టర్ వినోద్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆవరణంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. మొక్కల ద్వారా ప్రాణవాయువు లభిస్తుందన్నారు.

# వేద పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట స్థానిక వేద స్కూలు నందు ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేసి ఉపాధ్యాయులందరినీ పుష్పగుచ్చాలు అర్పించి శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సభా ప్రాంగణం ఆనందమయంగా కొనసాగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీ స్వరూప ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులే భావి భారత పౌరులను తీర్చిదిద్దే నిర్మాతలు వారి కృషి సామాజిక అభివృద్ధి వారు లేనిదే దేశ భవిష్యత్తు అంధకార బంధురం .కొవ్వొత్తి లాగా వెలుగునిస్తూ చివరకు తానే కరిగిపోతాడు. అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్. సత్య దీప్తి ఉపాధ్యాయుల గొప్పతనాన్ని కొనియాడుతూ గురుబ్రహ్మ ,గురువిష్ణువు ,గురుదేవో మహేశ్వరః గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః అనే ఆర్యోక్తి అక్షర సత్యము. ఉపాధ్యాయ దినోత్సవాన్ని సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా జరుపుకుంటాము. ఆయన ఉపాధ్యాయులకు ఆదర్శమూర్తి. గురువు తన విద్యార్థి భవిష్యత్తును ముందుగానే చూస్తాడు. కాబట్టి ఒక డాక్టరు, ఇంజనీర్ ,పోలీసు, లాయరు ,రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దేటటువంటి దర్శకుడు ,నిర్మాత గురువే. తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే, గురువు సంస్కారవంతమైన జీవితాన్ని ఇస్తాడు. కావున గురువే మనకు కనిపించే దైవం అని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీ స్వరూప అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్యదీప్తి ప్రిన్సిపల్ ,ఆపరేషన్ హెడ్ జోసఫ్ పాఠశాల ఇన్చార్జి శ్రీలక్ష్మి మరియు టీనా ఉపాధ్యాయ బృందం ,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.